# నేను తప్పక అతిశయించాలంటే?

## (If I must Boast)

## ఉపోద్ఘాతం

కొరింథీ పత్రికలను చదవడానికి మనం ప్రక్కన పెట్టకూడదని కోరుతున్న సూత్రం ఒకటి ఉంది. వివరణాత్మకశాస్త్రం అనే శీర్షిక క్రింద మనం **రచయిత శైలిని అనుసరించాల్సి** వుంది. 1వ మరియు 2వ కొరింథీ పత్రికలలో పౌలు ఉపయోగించిన శైలిలో ఒక భాగం ఏమిటంటే, "అతిశయించుట" అనే పదాన్ని అతడు వాడిన తీరు. దయచేసి 2వ భాగం, రెండు మరియు మూడు పాఠాల్ని తిరిగి పరిశీలించండి. ఈ పాఠాలు చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన పూర్వపరాన్ని -అంటే వివరణాత్మక శాస్త్రాన్ని తెలియజేస్తాయి. "అతిశయించుట" అని పౌలు వాడిన ప్రత్యేక పదాన్ని వ్యాఖ్యానశాస్త్ర కోణంలో పరీక్షించటమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. మనం క్రీస్తు శరీరమందు పని చేస్తుండగా క్రైస్తవులమైన మన జీవితాల కొరకు ఉన్న సూత్రాల కొరకు చూస్తున్నాం. మనమందరం ఏదోఒక సమయములో అతిశయించి ఉంటాము. అయితే ప్రశ్న ఏమిటంటే, "అది మంచిదా లేకా చెడు అతిశయమా?"

1వ కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలలో అతిశయించుట అనేది పదే పదే వాడబడింది. తర్వాత 1వ కొరింథీ పత్రికలోని మిగిలిన భాగంలో అక్కడక్కడ వాడబడింది. 1 కొరింథీ. 1:29, 31; 3:21; 4:6, 7, 18, 19; 5:6; 9:15, 16; 13:4 చూడండి. 2వ కొరింథీ పత్రిక అంతటా ఈ పదం తరచుగా వాడబడినది 2 కొరింథీ. 1:12, 14; 5:12; 7:14; 8:24; 9:2, 4; 2 కొరింథీ. 10:8, 13-17; 11:10, 12, 16, 18, 21, 30; 12:1, 5, 9. ఒక పదం ఇన్ని సార్లు వాడబడింది అంటే, మనం దానిమీద శ్రద్ధ నిలపాల్సిన అవసరత వుంది. *కవుకావోమై* అనే గ్రీకు పదం ఈ పత్రికలలో మంచిగాను మరియు చెడుగాను రెండు విధలుగా అతిశయం, అతిశయించుట, మహిమ మరియు మహిమపర్చబడుట అని వాడబడింది.

పౌలు తరచూ ఈ పదం చుట్టూవున్న తన విషయాలను చెప్పి సమర్థించు కునేవాడు. పలు తలంపులలో **అతిశయించుట** అనే పదాన్ని గూర్చి అతడేమి చెప్పాలను కున్నాడో ఆ సారాంశాన్ని ఎత్తిపట్టి మాట్లాడేవాడు. అది ఒక సాహిత్యపరమైన సాధనంగా మారింది; అంటే, ఆ పదం పదే పదే వాడబడిన దానిని బట్టి అది మరింత శక్తివంత మైనదిగా మారింది. అతిశయించుట అనేది ఒక సాంకేతిక పదంగా సూచించబడవచ్చు.

## పాఠం

*నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారి వలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు -నేను పౌలువాడను, ఒకడు -నేను అపొల్లోవాడను, మరి యొకడు -నేను కేఫావాడను, ఇంకొకడు -నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము.*

*1 కొరింథీ. 1:11, 12.*

విభజన జరిగే చాలా సందర్భాలలో గర్వంతో కూడిన అతిశయమే దోషి అవుతుంది. కొరింథీ సంఘంలో అదే జరిగుతుంది. అకయలో ఉన్న విభజన సమస్యను గూర్చి పని చేయడానికి "అతిశయం" అనే పదాన్ని పౌలు ఎలా ఉప యోగించాడో చూడటానికి 1వ కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలలో అతిశయించుట అనే పదాన్ని అతడు వాడిన విధానాన్ని మనం ముందుగా పరిశీలించాలి. అయితే సమస్య వెనుక ఉన్న సమస్యను అతడు బయల్పరిచిన 2వ కొరింథీ పత్రికలోని చివరి నాలుగు అధ్యాయాలను మనం అభినందించటానికి ఇది సహాయపడుతుంది. చారిత్రత్మక సమాచారం కొరకైనా ఈ చివరి నాలుగు అధ్యాయాలను పూర్తిగా పరిశీలించ కుండా ఎవ్వరూ కొరింథీ పత్రికలను చదవడానికి ప్రయత్నించకూడదు.

**1 కొరింథీ. 1:31.** "**అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను** అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను." ఇశ్రాయేలీయులకు యిర్మీయా చేసిన వర్తమానాలలోని ఒక వర్తమానం చివరిలో నుండి పౌలు ఈ లేఖనాన్ని తీసుకున్నాడు. "ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడు గాని తన్ను తానే మెచ్చుకొనువాడు యోగ్యుడు కాదు" అని పౌలు చెప్పటానికి ముందు 2 కొరింథీ. 10:17లో పైన చెప్పిన మాటను రెండో సారి ప్రస్తావించాడు. యిర్మీయా ప్రవచనానికి ఉన్న సందర్భం దేవుడు ఇశ్రాయేలీయులను చెరకు పంపబోతున్నాడు. దేవుడు ఇశ్రాయేలులో ఆయన రాజ్యాన్ని నిర్వహించటానికి వారు ఆయన జ్ఞానాన్ని తృణీకరించారు.

*యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు -జ్ఞాని తన జ్ఞానమును బట్టియు శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయింపకూడదు, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనిని బట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటను బట్టియే అతిశయింపవలెను; అట్టి వాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.*

*యిర్మీయా 9:23, 24.*

ఒక లేఖనం ఏ భావాన్ని ఇస్తుందో మనం దృఢపర్చటానికి ముందు ఆ లేఖన భాగ (తలంపు లేదా పేరాగ్రాఫ్) సందర్భాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. పత్రికలను పూర్తిగా చదవడం కోసం 1వ భాగంలో వివరణాత్మక పని జరిగింది; అయినా సరే, మనం ఒక్కొక్క తలంపును చదువుతుండగా మన వివరణాత్మకమైన పనిచేయ కోరుతున్నాం. ఇక్కడ పౌలు యొక్క ఆసక్తి కొరింథులోని సంఘసభ్యుల కోసమైనది. వారు యాజక పద్ధతిగల నియమాన్ని అభివృద్ధి చేసే క్రమములో వున్నారు. మన కొరకు సూత్రం ఏమిటంటే మానవుడు దేవుని జ్ఞానముపై తన జ్ఞానాన్ని బట్టి అతిశయించకూడదు. ప్రభువు సంఘ వ్యవస్థ అపొస్తులులచేత దేవుని జ్ఞానం ప్రకారం కార్యరూపం దాల్చింది (తీతు 1:5-9). ఇశ్రాయేలీయులు వారి రాజుగా దేవుని బదులు మనిషిని

మార్చమన్నప్పుడు వారు దేవుని కంటే ఎక్కువ జ్ఞానాన్ని కలిగి యున్నారని నమ్మారు (1 సమూ. 8:19-22). వారు తప్పు అని నిరూపింపబడ్డారు.

"ప్రతి సంఘంలో పెద్దలు"గల నాయకత్వపు విధానం ప్రపంచమంతటా క్రైస్తవ సంఘాలు అని పిలువబడేవాటిలో విడిచిపెట్టబడింది (అపొ. కార్య. 14:23; 1 తిమోతి 3:1-7). మనం "సత్యమునకు విరోధముగా ఏమియు చేయనేరము గాని, సత్యము నిమిత్తమే సమస్తమును చేయుచున్నాము" (2 కొరింథీ. 13:8) గనుక మనం దేవుని జ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు క్రైస్తవులైన మనం విభజింపబడము . దైవిక సత్యం అవసరమైన చోట మనుష్యజ్ఞానం అన్వయించబడిన దానికి వచ్చే ఫలితమే విభజన.

**1 కొరింథీ. 3:19-20.** "ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే. -జ్ఞానుల యోచనలు వ్యర్థములని ప్రభువునకు తెలియును అని వ్రాయబడియున్నది. **కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింపకూడదు.**" అయితే క్రైస్తవులు అతిశయించ గలిగే కొన్ని సంగతులు వున్నాయి, వాటిని మనం తర్వాత చూద్దాం, కాని దేవుని జ్ఞానం చేత ఒక సంగతి నియమించ బడినప్పుడు, మనం వెనక్కి తగ్గటం మంచిది. దేవుడు మనకు చెప్పినదానికంటే మనమేది ఎక్కువ చేయగల తెలివిగలవారం కాదు.

కొరింథులో వున్న సమస్య మరియు అకయ అంతటా వున్న సమస్య ఏమిటంటే క్రైస్తవ సహోదరి, సహోదరుల మధ్య విభజన ప్రారంభమవటం. అయ్యో! యేసు చేసిన ప్రార్థన మరియు అపొస్తలుడైన పౌలు మనుష్యజ్ఞానాన్ని ఖండించిన దానికి బదులుగా ఇలా జరుగుతుంది (యోహాను 17:20-23; గలతీ. 1:6-10). వారికి దేవుని వాక్యాన్ని భోదించిన భోదకులు మరియు ఉపదేశకుల చుట్టూ వారు విభజింప బడుతున్నారు (1 కొరింథీ. 1:10). మొదటి శతాబ్దం నుండి జరిగినదంతయు మనకు చెప్పేదేమిటంటే పౌలు పత్రికలు సమస్యను సరిచేయలేదు. "క్రైస్తవ సమాజం" అని పిలువబడే దానిలో వున్న విభజన నేడు ఊహించు విధంలోను మరియు కొంత ఊహించని విధంలోను వుంది.

**1 కొరింథీ. 4:6-8.** "సహోదరులారా, మీరు మమ్మును చూచి, లేఖనముల యందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొకని మీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను. ఎందుకనగా నీకు అధిక్యము కలుగజేయువాడెవడు? నీకు కలిగిన వాటిలో పరుని వలన నీవు పొందనిది ఏది? పొందియుండియు పొందనట్టు నీవు అతిశయింప నేల?"

"దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము; ఈ జ్ఞానము మరుగైయుండును. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను" (1 కొరింథీ. 2:7) అనే దానిని గూర్చి కొరింథీయులు వెలిగించబడ్డారు. పరిశుద్ధాత్ముని నుండి అనేకమైన వరాలు సంఘానికి ఇవ్వబడ్డాయి (1 కొరింథీ. 12:11). పంపబడినవానిగా అపొస్తలుడైన పౌలును యేసు తన అపొస్తలునిగా నియమించాడు గనుక ఇదంతయు జరిగింది (2 కొరింథీ. 12:11-13).

సంఘంలోని కొంత మంది మనుష్యులు తమ స్వంత -సామర్థ్యాన్ని గూర్చి అతిశయించటం ప్రారంభించినప్పడు విభజన అనేది వచ్చింది. పౌలు చెప్పాడు, "మా వలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతటమేమే సమర్థులమని కాదు; **మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది.** ఆయనే మమ్మును క్రొత్త నిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు" (2 కొరింథీ. 3:5, 6). సూత్రం ఏమిటంటే; మనం మన సామర్థ్యం యొక్క మూలాన్ని గూర్చి అతిశయించగలం, కాని మన స్వంత సామర్థ్యన్ని బట్టి కాదు.

క్రైస్తవులు సమాచారం పొందిన ప్రజలు. మనం దేవుని జ్ఞానమును గూర్చి తెలుసుకోగలము; అయినా సరే, దేవుని యొద్ద నుండి వచ్చిన మానవాళి ఆత్మను గూర్చిన మన తెలివిని బట్టి మనం అతిశయించినప్పడు సమస్య ప్రారంభమవుతుంది (1 కొరింథీ. 8:1, 2). మనం దేవుని గూర్చిన సత్యాన్ని అడ్డగించినప్పడు మనల్ని మనం అర్థం చేసుకోలేము (రోమా 1:18-20).

**1 కొరింథీ. 5:6. "మీరు అతిశయపడుట మంచిది కాదు."** "మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైనను జరుగదు" (1 కొరింథీ. 5:1, 2) అనే జారత్వపు స్థాయిని గూర్చి సంఘం అతిశయపడుతుంది. వారి సంఘ కుటుంబంలో క్రమ శిక్షణకై బాధ్యతను తీసుకొనుటను బట్టి ఇది సంఘాన్ని నివ్వెరపరుస్తుందని పౌలు నమ్మటం స్పష్టం. అతడు మరణించడానికి కొంచెం ముందు తిమోతితో అన్నాడు, "అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసి కొనుము" (2 తిమోతి 3:1). పౌలు కూడా సంగతులు ఎంత భయంకరంగా విడి పోతాయో అర్థం చేసుకుని యుండకపోవచ్చు; అతని పిల్లల గురించిన పరిహాసాలు, ఆమె పిల్లలను గురించిన పరిహాసాలు మరియు మన పిల్లలను గురించిన పరిహాసాలు వినపడుతుంటాయి; యౌవనులైన బాలురు తమ బైబిలు స్కూల్ టీచర్స్ చేత మానభంగం చేయబడటం వంటి నీచమైన కార్యాలు జరగడం మనకు తెలుసు. కాని ఇప్పడు దేవుడు మనకు సహాయం చేయును గాక? ప్రభుత్వాల చేత ఒకే లింగమున్న వివాహం చట్టబద్ధమయ్యింది. అలాగే దీనిని యేసు కట్టిన సంఘం తామేనని చెప్పే వారు కూడా సమ్మతిస్తున్నారు (రోమా 1:32). "మీరుప్పొంగుచున్నారే?" ఈ అతిశయం కేవలం పాపపూరితమే కాదు, ఇది దుష్టమైనది. ఇది ఇష్టపూర్వక పాపం ఎందుకంటే ఇది బైబిలు చదివే వారంతా అర్థం చేసుకునే లేఖనాలను తృణీకరించు చెడ్డ స్వభావం. 1 కొరింథీ. 5:1-7; 6:9-11 చదివి ఈ దైవిక లేఖనాలలోని సారాంశాన్ని అర్థంచేసుకోవడంలో విఫలమయ్యేది ఎవరు?

**1 కొరింథీ. 9:15.** "ఎవడైనను నా **అతిశయము**ను నిరర్థకము చేయుట కంటె నాకు మరణమే మేలు." కొరింథీ సంఘం నుండి భౌతిక సహాయం పొందే తన హక్కును సాధకం చేయకూడదని అతడు కోరుకున్నాడు. అతడు వేరే వనరుల నుండి సహాయాన్ని పొందాడు మరియు అతడు "మోషే యొక్క ఎద్దు"గా అర్హత పొందాడు. 1 కొరింథీ. 9:6-10; 2 కొరింథీ. 11:7-11; 12:14-18 చూడండి. సహాయం పొందకుండా ప్రకటించినందుకు అతడు అతిశయించడం లేదు. అతడు ఇలా అన్నాడు, " నేను సువార్తను ప్రకటించుచున్నను నాకు అతిశయ కారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపక పోయినయెడల నాకు శ్రమ" (1 కొరింథీ. 9:16). **సహాయం తీసుకోకూడదనే** అతని తలంపును బట్టి అతని అతిశయం సరియైనదే. అతడు ఒక కారణాన్ని బట్టి శ్రమపడటానికి ఇష్టంగా ఉన్నాడు. మన హృదయాలపై మరియు మన మనస్సులపై దేవుడు వ్రాయలనుకుంటున్న సూత్రం ఇదే: క్రైస్తవులు ఒక కారణం కోసం శ్రమపడుటకు అతిశయంగలవారు; అయినా సరే, మనం మెప్పుకోసం శ్రమపడినప్పుడు క్రీస్తువలె అభివృద్ధి చెందే బహుమానాన్ని పొగొట్టుకుంటాము (మత్తయి 6:1; కొలొస్స. 1:27; 2 కొరింథీ. 1:7).

**1 కొరింథీ. 13:4.** "ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ **డంబము**గా ప్రవర్తింపదు; (గ్రీకు. పెర్పెరెవుమై -అతిశయం) అది ఉప్పొంగదు (గ్రీకు. ఫుసిమా -గాలితో ఉబ్బటం)." యేసు కృపను సత్యమును రెండిటిని మనకు ఇచ్చాడు (యోహాను 1:17, 18). ఇది దేవుడ్ని ప్రత్యక్షపరుస్తుంది. దేవుడు ప్రేమాస్వరూపి (1 యోహాను 4:8). "ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను" (1 యోహాను 2:5). పై నుండి వచ్చు జ్ఞానం అనేది సత్యాన్ని మన అనుభవాలకు అన్వయించటమే (యాకోబు 3:17, 18). దేవుని పట్ల మనలో ప్రేమను మరియు ఇతరుల పట్ల మనలో క్షమాపణను ప్రేరేపించే కృప దేవుని యొక్క క్షమాగుణమే (లూకా 7:48). క్రైస్తవులు తిరిగి జన్మించిన పాపులైయున్నారు గనుక మనం ప్రేమను మన "స్వభావం"లో అభివృద్ధి పరచుకోగలం. మనం "ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన" చేసుకొనకూడదు (రోమా 13:14). మనం దేవునితో సమాధానం కలిగియున్నాం (రోమా 5:1). మనం దేవుని ఆత్మ సన్నిధి చేత ఆయనతో నడవగలం (గలతీ. 5:16). క్రీస్తు నందు "జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనము" అనే కృపలను మనకు అనుగ్రహించిన దేవుని జ్ఞానాన్ని గూర్చి క్రైస్తవులైన మనం అతిశయిస్తాం (1 కొరింథీ. 1:30, 31).

2వ కొరింథీ పత్రికలో అతిశయించుట అనే పదంపై నిర్మించటం పౌలు కొనసాగించాడు. అతడు పలు ఇతర ఆత్మీయ బలహీనతలను ప్రస్తావించాడు. ఇష్టపూర్వక పాపం మరియు మృతుల పునరుత్థానం లేదని చెప్పేవారిని గూర్చి అతడు 1వ కొరింథీ పత్రికలో తెలియజేసాడు. అయినా సరే, మనం నమోదు చేయబడిన రెండు పత్రికలను చదువుతుండగా మన మనస్సులో విభజన సమస్యను కలిగి యుండాలి. అంత కంటే ఎక్కువగా, అసలు విభజనకు కారణమయ్యింది ఏమిటో దానిని గూర్చి మనం ఆలోచించాలని కోరుతున్నాం. మనం లేఖనాలను చదువుట వలన ప్రవర్తనా సమస్యకున్న కారణాన్ని మనం గ్రహించనంత వరకూ, మన స్వంత జీవిత అనుభవాలలో అదే విధమైన పరిస్థితి ఉన్న సమస్యకు పరిష్కారాన్ని పొందలేము.

**2 కొరింథీ. 1:12.** "మా **అతిశయమేదనగా**, లౌకిక జ్ఞానము ననుసరింపక, దేవుడను గ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే." 5వ భాగంలో రెండవ పాఠాన్ని చూడండి. శుద్ధ మనస్సాక్షి యొక్క సాక్ష్యం, క్రైస్తవులందరూ చేయగలిగిన మరియు తప్పక చేయాల్సిన **ఆరోగ్యకరమైన అతిశయమే.** మనం ప్రతీది సరిగా చేస్తామని కాదు. ఇది ఎందు వలనంటే, విశ్వాసం చేత "మనం వెలుగులో నడుస్తాం" మరియు బలహీనతలో చేసిన పాపాల అపరాధం నుండి మరియు తెలియక చేసిన పాపాల అపరాధం నుండి యేసు రక్తం మన మనస్సాక్షిని శుద్ధిచేస్తుంది (1 యోహాను 1:7).

మన ప్రాయశ్చిత బలియైన యేసు నందలి విశ్వాసం చేత నడవటం అంటే క్రైస్తవులు ఒక అపరాధ భావంగల మనస్సాక్షిని సహించగలరని అర్థం కాదు. మనం సహించలేము. లోకంలో ఉన్న ప్రజలు కూడా వారు అపరాధ భావంతో ఉన్న సరిగా నిద్రపోలేరు. మన పాపాల నిమిత్తం యేసు బలిగా ఎందుకు అర్పించబడ్డారంటే ఒక క్రైస్తవుని మనస్సాక్షి పవిత్రత కోసం అలా చేయడం అవసరమయ్యింది. మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తము మన పాపాల వలన కలిగిన అపరాధాన్ని తొలగించలేకపోయింది (హెబ్రీ. 9:8, 9; 11:14). పాపాన్ని సాధకం చేయాలని నిర్ణయించుకున్న వ్యక్తి కోసం యేసు చనిపోలేదు (హెబ్రీ. 10:26, 27; 1 యోహాను 3:7-10). క్రొత్త నిబంధన పూర్తయ్యే వరకూ క్రైస్తవ సహవాసం కోసం పరిశుద్ధాత్మ అనుగ్రహించబడలేదు (యోహాను 7:37-39; మత్తయి 26:28; హెబ్రీ. 8:10-12). మనం దేవుని కుమారులము మరియు కుమార్తెలము అని క్రైస్తవులు అతిశయిస్తారు. పరిశుద్ధాత్మ మన గుర్తింపును మన ఆత్మలతో పాటు మోయడం జరుగుతుంది (రోమా 8:16; గలతీ 4:6). ఎంత శక్తివంతమైన గుర్తింపు?

"పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని" మతాన్ని మనుష్య జ్ఞానము సృష్టించగలదు (2 తిమోతి 3:5). మానవ జ్ఞానముచేత అభివృద్ధి చెందిన మతం, "జ్ఞాన రూపకమైనవని యెంచబడుచున్నవే గాని, శరీరేచ్ఛా నిగ్రహవిషయములో ఏ మాత్రమును ఎన్నిక చేయదగినవి కావు" (కొలొస్స. 2:23). ఒక మత వ్యవస్థకు గాని లేదా ఒక "మనిషి అభివృద్ధి పరచిన సంఘానికి"గాని దేవునితో సహవాసము చేసే శక్తి ఉండదు. పౌలు అన్నాడు, "మీ విశ్వాసము మనుష్యులజ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని

యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగించితిని" (1 కొరింథీ. 2:4, 5).

**2 కొరింథీ. 1:14.** "మరియు మన ప్రభువైన యేసు యొక్క దినమందు మీరు మాకేలాగో, ఆలాగే మేము మీకును అతిశయ కారణమైయుందుమని..." యేసు మన కోసం తిరిగి వచ్చేటప్పుడు పాప మరణాల శక్తి నుండి విడుదల పొందడానికి మనం సహకరించిన వ్యక్తిని బట్టి అతిశయించటం మంచిది (రోమా 5:21).

**2 కొరింథీ. 5:12.** "మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుటలేదు గాని, హృదయమునందు అతిశయపడక పై రూపము నందే **అతిశయపడువారికి** ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు ఆధారము కలుగవలెనని మా విషయమై మాకు అతిశయ కారణము (*కవుకావాౖమై*) కలిగించుచున్నాము." **అతిశయపడటంలో ఏది మంచిదో మరియు ఏది చెడ్డదో అర్థం చేసుకోవడానికి ఈ లేఖనం ముఖ్యమైనది.**" పై రూపాలను సంరక్షించుకొనుటను" గూర్చి పౌలు మాట్లాడటం లేదు. హృదయ స్థితిని బట్టి కొలిచే సూత్రం నేడు సంఘం వెలుపల మరియు లోపల ఉన్న అనేక సమస్యలను పరిష్కా రిస్తుంది. **కన్పించే** దానియందు ప్రతీసారి అతిశయపడాలని కేకలు వేసే ప్రపంచ సంస్కృతికి పిల్లలు అలవాటు పడ్డారు. పారితోషికాలు మరియు బహుమానాలు అనేవి గతించిపోయే బాహ్యపురుషుడు చేసే అద్భుత క్రియలను బట్టి బహుకరించ బడతాయి (2 కొరింథీ. 4:16-18). మనం దేవుని నిత్య రాజ్యంలో మహిమగల పిల్లలుగా ఉండ టానికి సృష్టించబడ్డాం గనుక ప్రతీ వ్యక్తి మహిమ కొరకైన ఒక బలమైన అవసరతతో జన్మించాడు. మానవుని గూర్చి కన్పించనిది ఏమిటంటే, మన మహిమ కొరకు దేవుని చేత ఇవ్వబడిన ఈ అవసరతను సంతృప్తి పరచుకోవడానికి ఒక కార్యక్రమం అవసరమైన మన స్వభావం. యేసు సంపూర్ణమైన కార్యక్రమాన్ని అనుగ్రహిస్తున్నాడు; అది కృప; జీవ నియమం మరియు క్రొత్త శరీరంతో పాటు మన పునరుత్థానం (1 కొరింథీ. 2:7; 2 కొరింథీ. 4:4-6, 13, 14).

**2 కొరింథీ. 7:14; 8:24-9:3.** ఇతరులు గెలవాలని మన నిరీక్షణను గూర్చి అతిశయించడం వారు తమ "స్వభావం" కొరకైన ఆరోగ్యకర లక్ష్యాలను చేరేలా ప్రోత్సహిస్తుంది. ఇతరులను ప్రోత్సహించటము, క్రీస్తు శరీరంలోని ఒక సభ్యుని కొరకు ఉన్న ఒక జీవ సూత్రం మరియు ఒక ప్రత్యేకమైన పని (రోమా 12:8). ఇది ఒక క్రైస్తవునిచేత అతని లేదా ఆమె పని కోసం ఎన్నుకోబడగలదు -అంటే వారు క్రీస్తు శరీరంలో పని చేయడం కొరకైన వారి పిలుపు (ఎఫెసీ. 4:1). యేసు సారూప్యము గలవారై మానవులు వుండాలని వారి కొరకైన దేవుని ఉద్దేశంవలె ఒకని లక్ష్యాలు అదే విధంగా వున్నప్పుడు అతి చిన్న ప్రభావం కూడా శక్తివంతంగా ఉంటుంది (రోమా 8:29).

పౌలు యొక్క చివరి పత్రికలో ఉన్న తలంపులో **2 కొరింథీ. 10:1-13:14 వాక్యభాగం చివరి భాగంగా వుందని దయచేసి గమనించండి.** అతడు "వారు" అని సంబోధించే వారి పట్ల అతని స్వరం భయంగొల్పేదిగా మరియు కొన్నిసార్లు "మీరు" అనే గుంపుపట్ల గద్దించేదిగా ఉంటుంది. వారు సంఘసభ్యులు, వారికే తన పత్రికను వ్రాశాడు. 1వ భాగం, మూడవ పాఠంలో వున్న చార్టును దయచేసి చూడండి.

**2 కొరింథీ. 10:8.** "పడద్రోయుటకు కాక మిమ్మును కట్టుటకే ప్రభువు **మాకు అనుగ్రహించిన అధికారమును గూర్చి నేనొకవేళ కొంచెము అధికముగా అతిశయప డినను** నేను సిగ్గుపరచబడను." "మనం ఎవరి పిల్లలమో" అని క్రైస్తవులు ప్రకటించాల్సిన సమయం ఒకటుంది. పౌలు అద్భుత శక్తులతో వున్న ఒక అపొస్తలుడు. అతడు అకయలో యేసుక్రీస్తుకు ప్రతినిధి. సాతాను మరియు అతని దొంగ అపొస్తలులు పౌలును మౌనంగా ఉంచాలని చూచారు (2 కొరింథీ. 11:13, 14).

**2 కొరింథీ. 10:12-18.** దయచేసి ఈ లేఖన భాగాన్ని జాగ్రత్తగా చదవండి. "తమ్మును తామే మెచ్చుకొను కొందరితో జతపరచుకొనుటకైనను వారితో సరిచూచు కొనుటకైనను మేము తెగింపజాలము గాని, వారు తమలోనే యొకరిని బట్టి యొకరు ఎన్నిక చేసికొని యొకరితో నొకరు సరిచూచుకొనుచున్నందున, గ్రహింపు లేకయున్నారు." 1వ కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాల అధ్యయనంలో కొంత మంది సంఘసభ్యులు అతిశయిస్తున్నారని మనం అర్థం చేసుకున్నాం. ఇదే విభజనకు మూల కారణం. ఈ లేఖన భాగంలో, సంఘంలోని ఇతర సభ్యులకు పైగా అతిశయించే స్థితిలో కొంతమంది సభ్యులున్నట్లు మనం అర్థం చేసుకున్నాం. వారు తమ స్వంత కొలతలను అభివృద్ధిపరచుకున్నారు. వారు తమ స్వంత సామర్థ్యపు స్థాయిని తమ కొలతకు ప్రమాణికంగా ఉపయోగిస్తున్నారు. వారి కొలత మనుష్య జ్ఞానము.

పౌలు తాను మొదటిగా నమోదు చేసిన పత్రికలోని సంగతులను సూచించడానికి అతిశయించుటను ఉపయోగించాడు మరియు "గర్వాతిశయం" వెనుక వున్న మనస్తత్వాన్ని బయల్పరచుటకు ఇక్కడ మరలా వుపయోగిస్తున్నాడు. లోకంలో ఇది సాధారణ అభ్యాసం. వాస్తవానికి ఈ విధంగానే లోకంలోని ప్రజలు అతిశయించగలరు. వారు తమ స్వంత కొలతగల ప్రామాణికాన్ని అభివృద్ధిపరచుకుంటారు. వారు వారితో వారిని కొలుచుకుంటారు. అయితే క్రైస్తవులు, మన ప్రామాణిక కొలత కోసం మనం యేసుక్రీస్తును కలిగియున్నాం. ఆయన దేవుని జ్ఞానం మరియు నీతియైయున్నాడు. ఆయనలో జీవముండెను ఆ జీవము మానవులకు వెలుగైయుండెను (యోహాను 1:3-5).

క్రైస్తవులుగా ఉండగోరువారు వారి సంఘాలలోని వ్యక్తులపై జీతమిచ్చి పెట్టుకొన్న మనుష్యులు బోధించాలని ఎందుకు కోరుకొంటున్నారు? కొన్నిసార్లు ఒకే వ్యక్తిని పురుషుని గాని/

స్త్రీని గాని నియమిస్తారెందుకు? మనకు "అధిపతి మరియు రక్షకుడు" వున్నాడు. (అపొ. కార్య. 5:31). ఆయన మొదట అపొస్తలులను నియమించాడు, కాని ఇప్పుడు తనమందను కాయటానికి పెద్దలను నియమించాడు (1 పేతురు 5:1-4). "ఉపదేశకులు అని పిలువబడేవారు" ఎలా అధికారం పొందారు? అది మన ప్రభువు తన మనస్సు మార్చుకోవడం వలన మాత్రం కాదు.

మనుష్య జ్ఞానం చేత అర్థం చేసుకోబడలేని సత్యం ఎవరో కాదు దేవుడే (1 కొరింథీ. 1:21). మనుష్యజ్ఞానంతో దేవుడ్ని మరియు మన కొరకైన ఆయన చిత్తాన్ని మనం అర్థం చేసుకోవటం ప్రారంభించినప్పుడు మతపరమైన విభజనలు మొదల వుతాయి. లౌకిక క్రైస్తవ వ్యవస్థలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు చాలా వరకు "మనుష్య జ్ఞానాన్ని" నేర్పించడం గురించే వున్నాయి. వారి క్రమ పద్ధతి పరీక్షలు గత "మనుష్య జ్ఞానం" నుండి పొందినవే. అయితే ఇది క్రైస్తవ సంఘాలుగా నిర్వచింపబడిన వాటియొక్క బోధను, నిర్వాహణను అధిగమిస్తుంది. వారు వారితో వారే కొలుచుకుంటారు. సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎవరు పొందుతారో నిర్ణయించుకోవటానికి వారు తమ సొంత కొలతలను అభివృద్ధి పరచుకుంటారు; ఈ విద్యార్థికి లేదా ఆ విద్యార్థికి ఏ సర్టిఫికెట్ ఇవ్వాలి, వగైరా. అయినప్పటికినీ, ఒక వ్యవస్థ పని చేయగలిగే మార్గం ఇదే.

మతానికి మరియు ఇతర అంశాలను గూర్చిన లౌకిక చదువు కొరకు లౌకిక వ్యవస్థలు ఉపయోగకరం కావని చెప్పటం కాదు. అవి ఉపయోగపడతాయి మరియు వాటి నైతిక విలువలు బైబిల్ అభ్యాసం కోసం అద్భుతమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. వాటిని మనం క్రైస్తవ వ్యవస్థలు అని సూచించినప్పటికీ, అవి క్రీస్తునందు లేవు. దేవుని వాక్యాన్ని ప్రకటించి బోధించటం కోసం క్రీస్తునందున్న దేవుని సంఘానికి దేవుని జ్ఞానం ఇవ్వబడింది (1 థెస్స. 2:13, 14). క్రైస్తవ కొలతల కొరకైన అన్ని ప్రామాణికాలు ఆయన వాక్యంలో మన కోసం వ్రాయబడ్డాయి. మనుష్యజ్ఞానం వలన అభివృద్ధి చెందిన వ్యవస్థలవలన అవి మార్పు చేయబడవు.

మతపరమైన వ్యవస్థలు దేవుని ఆలయం కాదు (1 కొరింథీ. 3:16). మతపరమైన వ్యవస్థలు క్రీస్తు శరీరం కాదు (1 కొరింథీ. 12:12, 13). యేసు దేవుని రాజ్య పౌరులకు ప్రభువైయున్నాడు. పౌరులలో క్రీస్తు శరీరమునందు పనిచేసే మారుమనస్సు నొందిన నమ్మకస్థులైన క్రైస్తవులుంటారు. ఎవ్వరూ తమకు తాము తమ పేర్లను దేవుని క్రైస్తవ కుటుంబంలో నమోదుచేసుకోవడం గాని దానిలో చేరటం గాని జరగదు (హెబ్రీ. 2:10-13). క్రీస్తునందున్న దేవుని సంఘ గొప్పతనానికి సరిపోల్చబడేది ఏదీ లేదు (హెబ్రీ. 12:22-24, 28, 29).

**2 కొరింథీ. 10:17.** "అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను. ప్రభువు మెచ్చుకొను వాడే యోగ్యుడు గాని తన్ను తానే మెచ్చుకొనువాడు యోగ్యుడు కాడు."

**2 కొరింథీ. 11:10-12.** నీతివంతమైన కారణం కోసం అతిశయించటం అనేది ఆత్మీయంగా మరియు మానసికంగా ఆరోగ్యకరమైనది.

**2 కొరింథీ. 11:16-18.** "నేను చెప్పుచున్నది ప్రభువు మాట ప్రకారము చెప్పుటలేదు గాని ఇట్లు అతిశయపడుటకు ఆధారము కలిగి అవివేకివలె చెప్పుచున్నాను." ఈ విషయం నొద్ద, పౌలు **అతిశయించుట** అనే పదాన్ని ఒక సాహిత్యపరమైన సాధనంగా వాడుతున్నాడు. సంఘం ఈ లేఖనంలోని సంగతిని గ్రహించింది. అవివేకులు తమ సొంత నీతిని గూర్చి అతిశయిస్తారు. వారు తమ దుర్నీతిని లేదా అసమర్థతను దాస్తారు లేదా తృణీకరిస్తారు. వారొక గుంపుతోనో లేదా ఒక సమూహంతోనో లేదా ఒక సంఘంతోనో చేరి మనుష్య జ్ఞానం ప్రకారం ఏది పరిశుద్ధమైనదో మరియు ఏది నీతివంతమైనదో నిర్ణయిస్తారు. తర్వాత వారు "దేవుని ఆమోదము"ను గూర్చి అతిశయిస్తారు (1 కొరింథీ. 11:18, 19.

**2 కొరింథీ. 11:21, 22.** పౌలు తన వ్యతిరేకులను సరిచేయడానికి వాడిన అతని అవివేక అతిశయయుక్తిని ముగించలేదు. వాస్తవానికి, పౌలు అపొస్తలత్వాన్ని తక్కువ చేసి చూపిస్తున్న యూదుల్ని వాడుకున్నది సాతానే, అయితే వారు తన కంటే ఎక్కువైన యూదులని నిరూపించు కోవాలని అతడు సవాలు విసిరాడు. ప్రకటించే నిపుణతగల పౌలుకు అపఖ్యాతి కలుగచేయాలని సంఘసభ్యులలోని కొన్ని బలహీనతలను ఉపయోగించుకున్న ప్రజలు వీరే (2 కొరింథీ. 10:10). బహుశా, అతని స్థితిని గూర్చి మిగతా అతిశయాలు విఫలమైనా, "మూడవ ఆకాశమునకు తీసుకునివెళ్లబడిన" ఒక మనిషిని గూర్చి పౌలు ఎల్లప్పుడూ అతిశయించేవాడు (హెబ్రీ. 12:1-6). అతిశయించుట అనే పదం గురించి ఇప్పుడు పౌలు పనిచేసాడు గనుక **అతడు అతిశయించటానికి సూత్రాన్ని** తెలియజేయగలడు. అతిశయించుటను గూర్చిన అన్ని సూత్రాల కోసం అది గొడుగు వంటింది.

**2 కొరింథీ. 11:30. "అతిశయపడవలసియుంటే** నేను నా బలహీనత విషయమైన సంగతులను గూర్చి యే అతిశయపడుదును." ఒక వ్యక్తి అతని లేక ఆమె బలహీనతను గూర్చి అతిశయించటం మనం చివరి సారిగా ఎప్పుడు విన్నాం?

**2 కొరింథీ. 12:5.** "నా విషయమైతేనో **నా బలహీనతయందే** గాక వేరు విధముగా అతిశయింపను."

**2 కొరింథీ. 12:9, 10.** యేసు పౌలుకు చెప్పాడు, బహుశా అతడు మూడో ఆకాశంలో వున్నప్పుడు కావచ్చు, "నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని..." అప్పుడు పౌలు, "కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయ పడుదును. నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే

బలవంతుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీనతలలోను నిందలలోను ఇబ్బందులలోను హింసలలోను ఉప ద్రవములలోను నేను సంతోషించుచున్నాను"అన్నాడు.

ఈ విధంగా పౌలు కొరింథీ పత్రికలలో అతిశయించుట అనే పదాన్ని ఉప యోగించాడు. చివరిలో అతడు అతని వ్యతిరేకులను ఇరికించడానికి అతిశయం అనే పదాన్ని ఉపయోగించాడు. ఈ శక్తివంతమైన అతిశయానికి సరిపడే విధంగా ముందుకు అడుగు వేయగల దొంగ అపొస్తలులు ఎవరు? కొంతమంది అడగవచ్చు; "అతడు వెఱ్ఱివాడా?" అప్పుడు అతడు ఇలా చెప్పవచ్చు, "ఏలయనగా మేము వెఱ్ఱివార మైతిమా దేవుని నిమిత్తమే; స్వస్థబుద్ధిగలవారమైతిమా మీ నిమిత్తమే" (2 కొరింథీ. 5:13). ఇది యేసుక్రీస్తు వలన మనల్ని మనం కొలుచుకునే సత్య ఆత్మయై వున్నది. "అందరి యెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతాస్థితిలో మూసివేసి బంధించియున్నాడు" (రోమా 11:32). సాతాను గాని ఇంకెవ్వరైనా గాని దేవుని సంఘాన్ని విభజించలేరు. సభ్యుల మధ్యవున్న విభజన అనేది ప్రభువు సంఘంలోని సమాజాన్ని తారుమారు చేస్తుంది, కాని అది ఒకవేళ యేసు నిర్మించిన సంఘమే అయితే చెదిరిపోదు. కొంత మంది మనల్ని విడిచిపోవచ్చు కాని మీరు మాత్రం శరీరాలను విభజించకుండా జీవితాన్ని నిర్వహించండి.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యిర్మీయా తెలియజేసి పరిస్థితికి మరియు కొరింథు సంఘానికి పౌలు తెలియజేసిన దానికి మధ్య ఉన్న కొన్ని సరిపోలికలను పేర్కొనండి.
2. ఈ పాఠంలో దేవుని జ్ఞానం మరియు మనుష్య జ్ఞానం ఏ విధంగా ప్రత్యేకమైనవి మరియు ఒక దానికొకటి ఎలా వ్యత్యాసమైనవి?
3. ఒక సంఘాన్ని విభజన భయపెట్టే చోట సత్యం అనేది ఎలా స్థిరపరిచే శక్తిగా ఉంటుంది?
4. ఒక సంఘాన్ని కలతపెట్టే విభజన యొక్క ముఖ్య కారణాన్ని నిశ్చయించుటకు ప్రయత్నించడంలో సాధారణంగా మనం చూడాల్సింది ఏమిటి?
5. క్రైస్తవ సమాజాన్ని గూర్చి గాని క్రైస్తవ సంఘాన్ని గూర్చి గాని చెప్పే మాటలో "దృష్టాంతం" గాని పదాలను గాని చెప్పడం సరైనదని ఎందుకు పిలువబడింది?
6. సమర్థత అనే అంశానికి సంబంధించి కొంతమంది సభ్యులతో పౌలు ఎందుకని విసిగించబడ్డాడు?
7. నేటి దినాన **U.S.A**లో మతపరమైన కేంద్రాలలో వున్న కొంతమంది ప్రజల్ని "ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకున్నాడట" అనే మాట ఎందుకని విస్మయానికి గురిచేయడం లేదు?
8. క్రైస్తవులు అతిశయించటం ఎక్కడ ఆరోగ్యదాయకమో కొన్ని సందర్భాలను పేర్కొనండి.
9. ఒక క్రైస్తవుడు అతని లేక ఆమె సొంత శుద్ధ మనస్సాక్షిని గూర్చి అతిశయించటం ఎందుకని ప్రత్యేకంగా ప్రాముఖ్యమైనది?
10. అతిశయించుటను గూర్చి ఏది మంచిది మరియుఏది చెడ్డది అనే సూత్రంపై 2 కొరింథీ. 5:2 ఎందుకని "సరైనది?"
11. యోగ్యమైన లక్ష్యాలుగల ప్రజలను గూర్చి అతిశయించడం అనేది వారి ప్రయోజనం కోసం ఎలా పని చేస్తుంది?
12. పౌలు యొక్క అధికారం అనేది చాలా "వేడెక్కిన అంశం"గా ఎందుకున్నది?
13. దేవుని జ్ఞానం ఇప్పటికే బయల్పరచబడియుండగా మనుష్యజ్ఞానం ఉపయోగించటంలో ఉన్న తప్పులోని మూలానికి 2 కొరింథీ. 10:12-18 ఏ విధంగా మూలాన్ని కలిగిఉంది?
14. మనుష్య జ్ఞానం సరిగా బోధించలేని ఒక దైవికమైన అంశం పేరు తెలియజేయండి.
15. లౌకిక వ్యవస్థలు అతిశయాలను అభివృద్ధిపరచుకోగల న్యాయంగల ప్రామాణికం ఏమిటి?
16. ప్రజలు "వారితో వారే కొలుచుకోవడం" అనే దృక్పథం క్రైస్తవులకు ఎందుకని అంశం కాదు?
17. పౌలు అతిశయించుట అనే పదాన్ని చివరగా వాడటానికి తన వ్యతిరేకులను ఎలా సంధించాడు?
18. పౌలు తన బలహీనతలను గూర్చి అతిశయించడంలో వున్న విశిష్ట గుణం ఏమిటి?